చిన్నకథ

# మరణం

రంగారావుకి అన్నదమ్ములు ఏడుగురు. అతను ఆరవవాడు. అరుగురూ ఆరుచోట్ల ఉద్యోగాల రీత్యా, వ్యాపారాల రీత్యా స్థిరపడి పోయారు. సొంత ఊళ్లో ఉన్నది రంగారావు ఒక్కడే.

పెద్ద కుటుంబంగానే కాకుండా ఆ కుటుంబానికి మరో ప్రత్యేకత కూడా వుంది. ఏదైనా సందర్భం వచ్చినప్పుడు అందరు అన్నదమ్ములూ, వాళ్ల వాళ్ల భార్యా పిల్లలూ, మనవలూ, మనవ రాండ్రూ రంగారావు ఇంట్లోనే కలుసుకుం టారు. అది రజస్వల కావచ్చు, మొదటి పుట్టిన రోజు కావచ్చు, పెళ్లి రోజు కావచ్చు, చావు కావచ్చు. అన్నింటికీ ఒక టే సందడి ఆ యింట్లో.

ఈమధ్య వరుసగా చావుల కోసమే అందరూ కలవాల్సి రావడం ఒక్కటే కాదు రంగారావుని బాధించింది. ఆ చావుల వల్ల ఆ యింట్లో కలుసుకునే వ్యక్తుల సంఖ్యా తరగి పోవడం కూడా అందులో ఒకటి. ఆ ముఖ్యమైన వ్యక్తులు ఎవరో కాదు. అతని అన్నదమ్ములే. వాళ్లు కూడా ఒక వరుసలో ముందు పెద్దవాడు., త ర్వాత తర్వాతి వాడు.., ఆ తర్వాత ఆ తర్వాతి వాడు.. యిలా ఒక వరుసలో పోవడం కూడా అతన్ని బాధించిన అంశాల్లో ఒకటి.

***

రంగారావుకు చాలా బెంగగా వుంది. తనపైన ఉన్న సుబ్బారావు చనిపోతే తర్వాత వరసలో వున్నది తనే. ఆ విషయం త్వరలోనే తన అన్న పోతాడనే బాధకన్నా ఎక్కువగా అతడ్ని బాధిం చింది.

నిజానికి నడివయసు ఏమీకాదు రంగారావుకు. ఎనభై అయిదేళ్లు అతనికి. పోయినోళ్ళందరూ నిండైనజీవితం గడి పిన వాళ్లే. ఆ కుటుంబం గురించి ఇటీవల ఒక పత్రిక ప్రత్యేకంగా ఒక వ్యాసం కూడా రాసింది. వ్యసనాలు లేని క్రమశిక్షణ గల జీవి తాన్ని గడపడం వలన ఆయుర్దాయం పెరిగిం దంటూ ఆ వ్యాసం సారాంశం. అయినా ఆయ నకు బెంగగానే వుంది. చావు వచ్చేస్తుంది అతి త్వరలో. తనని వెతుక్కుంటూ.

***

ఆ ఆలోచనలు తీవ్రమయ్యే కొద్దీ అతడి జీవి తంలో స్పష్టమైన మార్పులు చోటు చేసుకు న్నాయి. తిండిమీద ధ్యాస తగ్గింది. నిద్ర తగ్గింది. చుట్టూ వున్న మనుషులతో సంబం



ధాలు పలుచబడ్డాయి. అందరిమీదా కసుర్లు విసుర్లు పెరిగాయి. పూజగదిలో గడపడం ఎక్కువయింది. పుణ్యక్షేత్రాల వెంట పరుగులు తీయడం పెరిగింది. ఆ యింటికి సాధువులు, బాబాలు రాసాగారు. యజ్ఞాలు, యాగాలు చేయసాగారు.

అయినా లాభం లేకపోయింది.

రంగారావు చనిపోయాడు.., సుబ్బారావు కన్నా ముందే.!

వరుస క్రమాన్ని తప్పించి బాధ వల్ల, బెంగవల్ల చనిపోయాడు. దీర ్ఘకాలం బెంగవలనా,తిండీ నిద్రా సరిగా లేనందువలనా, ఆరోగ్యం క్షీణించి చని పోయాడు.

నిజానికి ఆ మరణానికన్నా ముందే భయంతో రంగారావు ఎన్నోసార్లు మరణిం చాడు.

**-వెంకటేష్**